హామీలను అమలుచేయాలి

సిరిసిల్లలో మాట్లాడుతున్న ఉద్యమకారులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు వెంగళ శ్రీనివాస్, ఆకునూరి శంకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250గజాల ఇంటి స్థలం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని తమవంతు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సమావేశంలో కొండ శంకర్, కుంబాల మల్లారెడ్డి, బింగి ఇజ్జగిరి ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

రేపాక స్కూల్లో అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 18: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ఇల్లంతకుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నదని ప్రిన్సిపాల్ దేవరాజం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలతోపాటు వల్లంపట్ల, కందికట్కూర్, పొత్తూరు, గాలిపెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. టెన్త్ పూర్తయిన తర్వాత విద్యార్థులు ప్రైవేటు కళాశాలకు వెళ్లవద్దని, ఇల్లంతకుంట ప్రభుత్వ కాలేజీలోనే చేరాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మర్రిపల్లిలో వైద్య శిబిరం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 18: మర్రిపల్లి గ్రామంలో పద్మపాని సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దివ్యశ్రీ మాట్లాడుతూ గ్రామంలోని 50 మంది ప్రజలకు రక్తపరీక్షలు చేసి మందులు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సాయివైష్ణవి, ఏఎన్‌ఎం వసంత, స్వర్ణలత, లావణ్య, రమేశ్, సుదర్శన్, సంజీవ్, రజిత ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రానివ్వద్దు

సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

- విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి
- రైతు భరోసాపై గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేయాలి
- వీసీలో సీఎస్ శాంతకుమారి
- పాల్గొన్న కలెక్టర్, అధికారులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రంగం, పరిశ్రమలకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని సీఎస్ శాంతికుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో వీసీ నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో చేపట్టబోయే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేషన్ కార్డుల పంపిణీకి సన్నద్ధంకావాలని సూచించారు. ఈ సారి ఎండలు విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున తాగునీటికి, యాసంగి పంటలకు అవసరమైన సాగునీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గతేడాది మార్చిలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ఈ యేడాది ఒక నెల ముందుగానే ప్రస్తుత ఫిబ్రవరిలోనే వచ్చిందని, అయినప్పటికీ ఏమాత్రం అంతరాయం లేకుండా సరఫరా చేశామని చెప్పారు. అయితే మన దగ్గర అవసరమైన మేర విద్యుత్ ఉన్నందున వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయంగా సరఫరా జరిగేలా చూడాలని, సబ్‌స్టేషన్ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీని తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అవాంతరాలుంటే సరిచేసుకోవాలని, సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ కింద చేపట్టిన తాగునీటి పథకాలు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని, యాసంగి సాగులో చివరి ఆయకట్టుకూ నీరందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భూములను సరిచేసుకునే అవకాశం

వ్యవసాయ యోగ్య భూములకు రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మూడెకరాల మేర ఉన్న భూమి ఉన్న రైతులకు రూ. 12వేల చొప్పున పెట్టుబడి సాయం అందిందని తెలిపారు. కొంత మేర సాగుభూములు వ్యవసాయేతర భూములుగా నమోదైనట్లు గ్రామ సభలు, ప్రజాపాలన ద్వారా తమ దృష్టికి వచ్చినందున వాటిని సరి చేసుకునేందుకు రైతు భరోసా పోర్టల్ ద్వారా అవకాశం కల్పించామని, ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై ఫిర్యాదులను స్వీకరించేందుకు మండల ఏవో పరిధిలో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్న ఆమె, ప్రతి మండలంలో స్టాక్ ఉండేలా కలెక్టర్ పర్యవేక్షించాలన్నారు. స్టాక్ లేకపోతే వెంటనే తెప్పించుకోవాలని సూచించారు. మీసేవ, ప్రజాపాలనలో వచ్చిన అర్జీలను పరిశీలించి రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేస్తూ, ఎదురయ్యే అనుభవాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపించాలని పేర్కొన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి డీపీవో శేషాద్రి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, అమరేందర్, జానకీ, వసంత లక్ష్మీ, రజిత ఉన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

వేములవాడ, ఫిబ్రవరి 18: విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఆసక్తి చూపాలని కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ (కేఐవైఈ) కోఆర్డినేటర్ సాయి సూచించారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీఆర్డీఏ తయారుచేసిన మిస్సైల్స్, శాటిలైట్స్ పై అవగాహన కల్పించారు. ఆకాష్, అష్ట, క్యూఆర్‌ఎస్‌ఎం, శాటిలైట్ లోని చంద్రయాన్, ఓ షార్ట్, ఆర్యభట్ట, జీఎస్‌ఎల్వీ, ఏఎస్‌ఎల్‌వి లాంటి వాటిపై వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వినీత్ కుశాల్ జయంత్, పాఠశాల హెచ్‌ఎం రాజరత్నం, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీలత, జ్యోతి ఉన్నారు.

వేములవాడ ఉన్నత పాఠశాలలో డీఆర్‌డీవో తయారుచేసిన క్యూఆర్‌ఎస్‌ఎం పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న కోఆర్డినేటర్లు

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

సీఎం రేవంత్‌రెడ్డికి రాజన్న ప్రసాదాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అర్చకులు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 18: వేములవాడ రాజన్న దేవస్థానంలో 25 నుంచి 27 వరకు జరుగనున్న మహాశివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డిని విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాజన్న ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

విద్యుత్ స్తంభాల కోసం చెట్లు తొలగించవద్దు

ముస్తాబాద్, ఫిబ్రవరి 18: ముస్తాబాద్ నుంచి మద్దికుంట వెళ్లే సింగిల్ బీటీ రోడ్డుకు ఇరువైపులా నీడనిచ్చే చెట్లను విద్యుత్ స్తంభాల కోసం అధికారులు తొలగించడం సరికాదని మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. ముస్తాబాద్ నుంచి మద్దికుంట, మోహినికుంట నుంచి సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట దాకా ఉన్న సింగిల్ బీటీ రోడ్డును రెండు లైన్ల దారిగా మార్చేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ గతంలో నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. కానీ ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయని చెప్పారు. అయితే సింగిల్ రోడ్డును ఆనుకొనే స్తంభాలు వేస్తూ, చెట్లను కొట్టివేయడం సరికాదని, ముమ్ముందు రోడ్డు విస్తరిస్తే మళ్లీ తొలగించాల్సి వస్తుందన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ తీసుకొని ఒక ప్రణాళిక ప్రకారం స్తంభాలు ఏర్పాటు చేసేలా చూడాలని మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

ధర్నాను విజయంతం చేయండి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18: తమ డిమాండ్ల సాధన కోసం పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం భవనం ఎదుట 24న చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పాలిస్టర్, ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల కూలి పెంపు, బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీ(2023), వర్కర్ టూ ఓనర్ తదితర సమస్యలపై చర్చించి ఆయా ఏరియాలకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పవర్‌లూం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చేనేత జౌళిశాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామన్నారు. కార్మికులందరూ 24న ఉదయం 9గంటలకు కొత్త బస్టాండ్ వద్దకు రావాలని కోరారు. ఇక్కడ పట్టణాధ్యక్షుడు నక్క దేవదాస్, సబ్బని వెంకటాద్రి ఉన్నారు.

రైస్‌మిల్‌లో విద్యుత్ విజిలెన్స్ తనిఖీ

వేములవాడ, ఫిబ్రవరి 18: వేములవాడ పట్టణంలోని పలు రైస్ మిల్లులను విద్యుత్ విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. విద్యుత్ అనుమతి పత్రాలు, మీటర్లను పరిశీలించారు. పరిమితికి మించి విద్యుత్ వినియోగిస్తే సంబంధిత విద్యుత్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇక్కడ విద్యుత్ విజిలెన్స్ ఏఈ స్రవంతి, వేములవాడ పట్టణ సెస్ ఏఈ సిద్ధార్థ, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, లైన్‌మెన్ రమేశ్ ఉన్నారు.

విద్యార్థినులకు ఆటల పోటీలు

నామాపూర్ పాఠశాలలో ఖోఖో ఆడుతున్న బాలికలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 18: బేటీ బచావో.. బేటీ పడావో పథకాన్ని ప్రారంభించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా నామాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు క్రీడా పోటీలు నిర్వహించారు, 8, 9వ తరగతి బాలికలకు ఖోఖో, చెస్, 6, 7వ తరగతి పిల్లలకు 100 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థినులు అన్నిరంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ పీఈటీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా దవాఖానలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కంటి లోపాలు ఉన్న వారికి అద్దాలు అందజేస్తామని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయిస్తామని చెప్పారు. వేములవాడ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ పెంచలయ్య ఉన్నారు.

ఆలయ పరిసరాల పరిశీలన

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 18: వేములవాడ రాజన్న క్షేత్రంలో 25 నుంచి 27 మహా శివరాత్రి జాతర నేపథ్యంలో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం ఈఈ రాజేశ్, పట్టణ సీఐ వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మెయిన్ టెంపుల్, లడ్డూ కౌంటర్, ఉచిత టిఫిన్, అన్నదాన ప్రాంతాలు, పార్కింగ్ స్థలం, కోడెల క్యూలైన్, కళ్యాణకట్టతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను పరిశీలించారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు.

వేసవికాలం అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి, ఫిబ్రవరి 18: వేసవికాలంలో అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్ సూచించారు. మండలకేంద్రంతో పాటు అల్మాస్‌పూర్ సెక్షన్ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని, ప్లాంటేషన్, నర్సరీని మంగళవారం పరిశీలించారు. అడవిలో నీటి వనరుల లభ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల దాహార్తి తీరేందుకు కుంటలలో నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. సిగరెట్లు, బీడీలు కాల్చి పీకలు అటవీ ప్రాంతంలో పడేయకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ సెక్షన్ అధికారులు పద్మలత, భూల, బీట్ అధికారులు సతీష్, కిరణ్, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

లారీ యజమానిపై కేసు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18: ఎంవీఐపై దాడి చేసిన లారీ యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సుల్తానాబాద్‌కు చెందిన రౌతు నాగరాజు లారీని ఆర్టీఏ అధికారులు మంగళవారం సిరిసిల్ల శివారులో పట్టుకుని ఓవర్‌లోడ్‌పై కేసు నమోదు చేశారు. దీంతో నాగరాజు సిరిసిల్ల డీటీవో కార్యాలయానికి చేరుకుని వీరంగం సృష్టించాడు. ఫర్నీచర్‌ను ధ్వంసం చేశాడు. అడ్డుకోబోయిన ఎంవీఐపై దాడికి దిగాడు. డీటీవో ఫిర్యాదు మేరకు నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిస్తాం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 18: రాజన్న ఆలయంలో 25 నుంచి 27 దాకా మహా శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. 25న మంగళవారం రాత్రి 7 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, 7.30 గంటలకు టీటీడీ తరపున సమర్పిస్తారని చెప్పారు. 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సాయంత్రం 6 నుంచి స్వామివారి అద్దాల మండపంలో మహాలింగార్చన, రాత్రి 11.30 గంటలకు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తారని మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Marvadi Rajitha, S/o. Sathish, Aged 30 Yrs, Occ: Business, R/o. 9-59/42, Gollapalle v/o Yellareddypet m/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Tiled Roof House with open place bearing GP H.No. 11-89, Area: 120 sq.yds, in tiled plinth area 720 Sq.fts, Sy.No. Not covered, situated at Anganwadi Area, Gollapalle v/o, Yellareddypet M/o Rajanna Sircilla Dist.

Bounded by:
North: House with open place of Marvadi Balaiah
South: GP CC Road
East: House with open place of Andhe Sanjeev
West: GP CC Road

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Posukonda Yellaiah, S/o. Narsaiah, Aged 43 Yrs, Occ: Business, R/o. 1-27/1, Chippalapalle, v/o Mustabad m/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place, Area: 121 sq.yds, in sy.no. 35A, situated at chippalapalle, v/o, Mustabad M/o Rajanna Sircilla Dist.

Bounded by:
North: 12' Road
South: Building H.No. 1-27/1 of Posugonda Pochavva
East: 12' Joint way for Posugonda Laxmi, Posugonda Pochavva, Posugonda Pavitra & Posugonda Parshaiah,
West: open place of Posugonda Chinna Narsimhulu & Beeraiah

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Chitti Som Kumar, S/o. Shekaraiah, Aged 40 Yrs, Occ: Business, R/o. 8-87, Kishandaspet, Yellareddypet mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The part of open place belonging to House bearing GP H.No: 6-6, Area: 151.04 sq.yds, in Gramakantam, No. Sy.No, situated at Gurralawada Hanuman Temple of Gollapelli v/o Yellareddypet M/o Rajanna Sircilla Dist.

Bounded by:
North: H.No. 6-6 of panchakantham sujatha
South: open place of Garugula Lavanya
East: open place of Narra Malla Reddy
West: 18' wide GP CC Road

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ **Malyala Shankar, S/o. Rajaiah,** (old Name), H.No. 2-6-11/బి/1 Sanjeevaiahnagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was Changed to **MALYALA SUNEETH S/o. Rajaiah** (New Name)

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఇసుక అక్రమ రవాణాపై కొరడా

- మానేరువాగులో తవ్వకాలపై రెవెన్యూ అధికారుల విచారణ
- నదిలోకి వాహనాలు వెళ్లకుండా జేసీబీతో కందకాలు
- ఇసుక డంపులు సీజ్

కస్పెకట్కూర్ మానేర్ వాగులోకి ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వెళ్లకుండా జేసీబీతో కందకం తీయిస్తున్న రెవెన్యూ అధికారులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 18: తంగళ్లపల్లి మండలంలో ఇసుక అక్రమ రవాణా పై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. కస్పెకట్కూర్‌లోని మానేరు వాగు నుంచి రాత్రి వేళలో అక్రమ రవాణా జోరుగా సాగుతున్నదని, పెద్ద మొత్తంలో ఇసుకను డంపు చేస్తున్నారని సోమవారం రాత్రి స్థానికులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం సాగింది. మంగళవారం ఉదయం రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఇసుకను అక్రమంగా రవాణా చేయకుండా, వాహనాలు మానేరు వాగులోకి వెళ్లకుండా జేసీబీతో కందకాలు తవ్వించారు. శివారులో డంపు చేసిన ఇసుకను గుర్తించామని, సీజ్ చేసినట్లు తహసీల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ దిలీప్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రజిత

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

వేములవాడ, ఫిబ్రవరి18(బోయినపల్లి): మాతా శిశు మరణాలు తగ్గించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారి రజిత సూచించారు. మంగళవారం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేశారు. రికార్డులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టులను పరిశీలించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం, ఎన్‌సీడీ, పలు రకాల క్యాన్సర్ల నివారణ, రక్తపోటు మధుమేహం, టీబీ, లెప్రసీ లాంటి కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది ఉన్నారు.

గ్రామ వనరుల వినియోగంపై అవగాహన

తడగొండలో చిత్రపటాల రూపంలో వివరిస్తున్న విద్యార్థులు

వేములవాడ, ఫిబ్రవరి 18(బోయినపల్లి): తడగొండలో మౌలిక వనరులు, వినియోగంపై సిరిసిల్ల ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం అవగాహన కల్పించారు. గ్రామంలోని వనరులపై అధ్యయం చేసిన విద్యార్థినులు, మంగళవారం గ్రామపంచాయతీలో గ్రామ నమూనా గీసి చిత్రాల రూపంలో వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేశ్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ ఉన్నారు.

జర్నలిస్టుల శ్రమదానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 18: ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు శ్రమదానం చేశారు. కామారెడ్డి–కరీంనగర్ రహదారిపై నాలుగు అడుగుల గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో స్పందించారు. గుంతలో సిమెంట్, కాంక్రిట్ పోసి పూడ్చారు.

గుడిమెట్లు కూల్చిన వారిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 18: దుమాలలో మడలేశ్వరస్వామి ఆలయం మెట్లు కూల్చిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మడేలేశ్వర గుడి నిర్మాణానికి 2019లో అన్ని కుల సంఘాల నిర్ణయం మేరకు గ్రామపంచాయతీ తీర్మానం చేసి స్థలం ఇచ్చారు. రజక సంఘం ఆధ్వర్యంలో గుడి నిర్మించుకున్నారు. అయితే అందులో తమ స్థలం ఉందంటూ గ్రామానికి చెందిన కొందరు కొద్దిరోజులుగా ఇబ్బందులు పెడుతున్నారు. అయితే ఆలయానికి ప్రహరీ నిర్మాణం చేపడుతున్న క్రమంలో సదరు వ్యక్తులు వచ్చి సిమెంట్ పోల్స్, గుడిమెట్లను ధ్వంసం చేసినట్లు దర్మారపు సతీశ్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అటవీ భూమిని ఆక్రమిస్తే చర్యలు

- ఎఫ్ఆర్వో హరిప్రసాద్

వీర్నపల్లి, ఫిబ్రవరి 18: అటవీ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని, కేసులు నమోదు చేస్తామని ఎఫ్ఆర్వో హరిప్రసాద్ హెచ్చరించారు. బంజేరు అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ స్థలంలో గిరిజనులు, తండావాసులు ఏర్పాటు చేసుకున్న సేవాలాల్ ఆలయ పందిరి(కర్రలను) రెండ్రోజుల కింద అటవీ సిబ్బంది తొలగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం ఎఫ్ఆర్వో గ్రామానికి రాగా, గిరిజనులు, తండావాసులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పందిరి గుంజలను ఎందుకు తొలగించారని వాగ్వాదానికి దిగారు. సేవాలాల్ విగ్రహం(రాయి)ని పెట్టి పూజలు చేస్తే మీరేందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో మాట్లాడుతూ గ్రామస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అటవీ భూమిలో మూడు నెలల పాటు ఐకేపీ సెంటర్ నిర్వహణకు అవకాశం ఇచ్చామని, కానీ అందులో సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేయడం సరికాదన్నారు. అటవీ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గర్జనపల్లిలో ఎల్లమ్మ విగ్రహం?

గర్జనపల్లి పల్లె ప్రకృతి వనం సమీపంలోని అటవీప